పత్రికా ప్రకటన - 2

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 4.08.2014

తెలంగాణలో హాలివుడ్ స్థాయిలో సినిమా సిటి నిర్మించతలపెట్టామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించారు.

ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రవి కొత్తరకార, కళ్యాణ్, శశికుమార్, నందకుమార్, శంకర్ తదితరులు కలిసి సినిమా రంగ పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక జ్ఞాపికను సిఎంకు బహుకరించారు.

ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ సినిమా సిటి కేవలం సినిమాలు తీయడానికే పరిమితం కాదు, టీవి సీరియళ్ల నిర్మాణం, టివి కార్యక్రమాల రూపకల్పన, గ్రాఫిక్స్, ఎఫెక్ట్స్, యానిమేషన్, ప్రజల సమస్యలపై లఘు చిత్రాలు తదితర అంశాలు వున్నాయని అన్నారు. కాబట్టి తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో హాలివుడ్‌ను తలపించే విధంగా సినిమా సిటిని నిర్మించాల్సి వుందన్నారు. సినిమా సిటి ఎక్కడ వుండాలి, ఏలా వుండాలి, తదితర అంశాలను చర్చించేందుకు త్వరలోనే ఓ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ముంబై సినీ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు తక్షణ భారతదేశ సినీ రంగ పెద్దలు, తెలుగు సినీ పరిశ్రమకు సంబంధించిన ప్రతినిధులను ఈ సమావేశానికి ఆహ్వానించి సలహాలు,సూచనలు స్వీకరిస్తామని సిఎం అన్నారు.

---

**సిపిఆర్ఓ టు సిఎం**